నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
శనివారం 11, నవంబర్ 2023 పేజీలు: 04




# గువ్వల నామినేషన్‌కు తరలివచ్చిన జనప్రభంజనం

- వాళ్లది కుల రాజకీయాలు.. బీఆర్ఎస్ ప్రజలే మా కులం
- నాకు రాజకీయ జన్మనిచ్చిన నల్లమల్ల ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటా
- గులాబీమయమైన అచ్చంపేట..
- కేసీఆర్ బీమా.. మనందరి ధీమా
- డీజే పాటతో దద్దరిల్లిన నడువు నడువు నడవరో రామక్క..

2





## రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేసినందుకు

# కృతజ్ఞతలు

- కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి హనుమండ్ల ఝాన్సీ యశస్విని రెడ్డి

తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 10

పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఏర్పాటుచేసిన బహిరంగ సభను విజయవంతం చేసిన పాలకుర్తి నియోజకవర్గ ప్రజలకు, కాంగ్రెస్ మిగతా 3లో..

# మంత్రి దయన్న గెలుపునకు ఇంటింటి ప్రచారం

- అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌కు ఓటెయ్యండి
- అభివృద్ధి, సంక్షేమం బీఆర్ఎస్‌తోనే సాధ్యం
- స్థానిక కౌన్సిలర్-కర్నె నాగజ్యోతి-నాగరాజు

తొర్రూర్ (నేటి ఫోకస్‌న్యూస్)-నవంబర్10:

పాలకుర్తి నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు గెలుపు కోసం మాజీ ఎంపీపీ కర్నె సద్గుణమ్మ-సోమయ్య స్థానిక కౌన్సిలర్ కర్నె నాగజ్యోతి-నాగరాజు ఆధ్వర్యంలో శుక్రవారం బీఆర్ఎస్ ఎన్నికల హామీ పత్రాలను అందజేసి గడప గడపకు ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి ఎర్రబెల్లి దయాకర్ రావు తోనే సాధ్యం అని అన్నారు..అభివృద్ధి చూసి ఆలోచనతో ప్రజలు ఓటు వెయ్యాలని అన్నారు..రాబోయే ఎన్నికల్లో అభివృద్ధి ప్రదాత ఎర్రబెల్లి భారీ మిగతా 2లో..





నేటి ఫోకస్ న్యూస్

శనివారం 11, నవంబర్, 2023

# ఎమ్మెల్యే గువ్వల నామినేషన్‌కు తరలివచ్చిన

# జనప్రభంజనం





**ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారగొండ వెంకటేష్ నవంబర్ 10:**

అచ్చంపేట పట్టణంలో నామినేషన్లు శుక్రవారం చివరి రోజు కావడం పట్ల ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు నామినేషన్ వేయడం జరిగింది. నామినేషన్ సందర్భంగా ఎమ్మెల్యే గువ్వల బాలరాజుకు గులాబీ దళం అచ్చంపేట పట్టణానికి కదిలి వచ్చింది. అచ్చంపేట ప్రధాన రహదారి మొత్తం గులాబీ వనంగా మారింది. ఎమ్మెల్యే గువ్వల బాలరాజు నామినేషన్ అనంతరం ఘన స్వాగతం పలికెందుకు అచ్చంపేట పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియం నుండి ఎమ్మెల్యే గువ్వల బాలరాజు స్వగృహం టీచర్స్ కాలనీ వరకు వేలాదిగా గులాబీ సైన్యం దండు కదిలింది. ప్రధాన రహదారి మొత్తం వేలాది మందితో కిక్కిరిసిపోవడం పట్ల వాహనాలకు అంతరాయం కలిగింది. పట్టణంలో గల్లి గల్లి మార్గం వెంట గులాబీ సైన్యం కనిపించింది. ప్రధాన రహదారులన్నీ జన ప్రభంజనంతో మూసుకోపోయాయి. ముఖ్యంగా ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ర్యాలీ తో జన సందోహం నడుమ డిజె సాంగ్స్ తో రూతలూగించే విధంగా నడువు నడువు నడవరో రామక్క.. గువ్వల బాలరాజ్ అన్న బాటలో నడువురో రామక్క..... సాంగ్ పై యువత చిందేయడంతో ఎమ్మెల్యే గువ్వల బాలరాజు వారికి మరింత ఉత్సాహపరిచేందుకు గువ్వల చిందేయడం జరిగింది.

అడుగడుగునా బాణసంచా పిలుస్తూ సీఎం కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి, ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యే గువ్వల హ్యాట్రిక్స్ సాధించాలి అన్న నేను నినాదంతో యువకులు, నేతలు గులాబీ దళం, ముందుకెళ్లారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ...... ప్రతిపక్షాలది కుల రాజకీయాలు చేస్తున్నారని, బీఆర్ఎస్ కు ప్రజలే మా కులం అన్న ధీమతో ముందుకు వెళు తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి అంచలంచలుగా అధిగమిస్తూ అన్ని సంబంద వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత మన ప్రభుత్వానిదే అన్నారు. నేడు అన్ని వర్గాల ప్రజలు కేసీఆర్ బీమా మన అందరి ధీమా అన్న విధంగా స్వేచ్ఛగా జీవిస్తున్నారు. పార్టీలో టికెట్లు అమ్ముకునే రేటెంత రెడ్డి విధానం ఏ విధంగా ఉందో ప్రజలందరికీ తెలుసునన్నారు. ఓటుకు నోటు కేసులో జైలు చిప్పకూడుతున్న రేవంత్ రెడ్డి ప్రజలకు ఇతబోధ చెబుతున్నారన్నారు. రేవంతు అధ్య నాయకుడు నాడు ఏబీవీపీలో మత రాజకీయాలు రేపింది మీరు కాదని ప్రశ్నించారు. గత 50 సంవత్సరాలు పాలించిన మీరు మళ్లీ ఒక్కసారి అవకాశం ఇవ్వాలని అడగడం సిగ్గుగా లేదాన్నారు. నిన్న జరిగిన కాంగ్రెస్ ర్యాలీ మీటింగులో మిర్యాలగూడ నీలి చిత్రాలు అచ్చంపేట పట్టణంలో జరిగినట్లుగా నీలి చిత్రాలు పెట్టడం మీకు సిగ్గుగా లేదా అని ఘాటుగా ప్రశ్నించారు. నిన్న అచ్చంపేటలో ఒకాయన ఇలా మాట్లాడుతున్నాడు మేము ఈ ప్రాంతానికి అన్నీ చేశామని గొప్పలు చెప్పుకుంటున్నరు. ఒక్కసారి అధికారంలో ఉండి ఈ ప్రాంతానికి ఏం చేశారో బాగా గుర్తు తెచ్చుకోవాలన్నరు. ఈ ప్రాంతానికి ఏం చేయకుండా ప్రజాధనం దోచుకున్నారని విమర్శించారు. వైద్యం పేరు చెప్పి కోట్ల రూపాయలు దోచింది నిజం కాదా అని ప్రశ్నించారు. ఓట్ల కోసమే రాజకీయం చేస్తూ, ఆ తర్వాత హాస్పిటల్ పేరుతో పేద ప్రజల కడుపు కోతలు కోస్తున్నది నీవు కాదా అని ప్రశ్నించారు. పేద ప్రజల కడుపులో కోస్తూ డబ్బులు దండుకుంటున్నది నిజం కాదా అన్నారు. పేద ప్రజల తో ఆడుకుంటున్న వారికి రాజకీయపరంగా పాత్ర పెట్టాలని పిలుపునిచ్చారు. ప్రజలకు ఒక్కరికి లక్ష రూపాయలు చొప్పున ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని నమ్మే ప్రసక్తే లేదని విమర్శల అస్త్రం గుప్పించారు. ప్రతిపక్షాల మాటలకు అమ్ముడుపోయిన దళారి నేతలను ఎవ్వరు నమ్మొద్దన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న అనతి కాలంలో తెలంగాణ రాష్ట్రానికి అన్ని వనరులు చేకూర్చే విధంగా సీఎం కేసీఆర్ అధినేత ముందుకు వెళ్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో 24 గంటల కరెంటు ఇస్తున్న ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు. కర్ణాటకలో మూడు గంటల కరెంటు అందిస్తూ ప్రజలను ముప్పు తిప్పలు పెడుతున్నారని ఘాటుగా విమర్శించారు. మూడు గంటల కరెంటు కావాలా.... మీకు మంచి పనులు చేసే కేసిఆర్ అధినేత కావాలా... ప్రజలు మీరే తేల్చుకోండి అన్నారు. ఈనెల 24వ. తేదీ నుండి పాఠశాలల్లో చదువుకుంటున్న ప్రతి ఒక్కరికి మధ్యాహ్న భోజనంతోపాటు ఉదయం తల్లిదండ్రులకు ఇబ్బంది కలగకుండా చదువుకునే ప్రతి విద్యార్థికి ఉదయం పూట టిఫిన్స్ అందియడం జరుగుతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజలు మేరు కోరే ప్రభుత్వం అన్నారు. ప్రతిపక్షాల మాటలు నమ్మి ప్రజలు మోసపోకండి... అభివృద్ధి దిశగా వెళ్తున్న బీఆర్ఎస్ వైపే మీ అమూల్యమైన ఓటు వేసి మరోసారి అచ్చంపేట పట్టణంలో గులాబీ జెండా ఎగరవేసేందుకు ప్రజలు ఆశీర్వదించాలని ఈ సందర్భంగా కోరారు. ఈనెల 30వ. తేదీన కారు గుర్తుపైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో రైతు జిల్లా సమన్వయ సమితి అధ్యక్షుడు, సీనియర్ నాయకుడు పోకల మనోహర్, జిబిఆర్ ట్రస్ట్ చైర్మన్ గువ్వల అమల, మున్సిపల్ చైర్ పర్సన్ ఎడ్ల నరసింహ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ అరుణ, కౌన్సిలర్లు, నియోజకవర్గ మండలాల పార్టీ అధ్యక్షులు, ఎంపీటీసీలు, సర్పంచులు, పిఎసిఎస్ చైర్మన్లు, ప్రజా ప్రతినిధులు, నియోజకవర్గంలో ఉన్న అన్ని గ్రామాల ముఖ్య నేతలు, పార్టీ కార్యకర్తలు, యువ నాయకులు, పార్టీ శ్రేణులు, వీరాభిమానులు, వేలాదిగా తరలివచ్చారు.




# మంత్రి దయన్న గెలుపునకు ఇంటింటి ప్రచారం

(మొదటి పేజీ తరువాయి..)

మెజార్టీతో గెలిపించాలని కోరారు...తొర్రూర్ పట్టణానికి మిషన్ భగీరథ డ్రైనేజీ సీసీ రోడ్లు వేసి అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లిన ఘనత ఎర్రబెల్లి దయాకర్ రావుకే దక్కుతుందని అన్నారు.. అంతేకాకుండా ప్రతిపక్ష పార్టీల మాయలో పడకుండ అభివృద్ధి చూసి బీఆర్ఎస్ పార్టీ అదరించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ ఇంచార్జ్ గద్దం ఉదయ్,వార్డు అధ్యక్షులు రెడ్డబోయిన మహేష్, ప్రధాన కార్యదర్శి మండల సోమన్న, గంధం చంద్రమూర్తి,యూత్ అధ్యక్షులు కొలుపుల సతీష్,యూత్ నాయకులు మోతె విక్రమ్,చింతల రాజు, ఓరుగంటి ప్రవీణ్ సీనియర్ నాయకులు బైరబోయిన వెంకటయ్య,చింతల కొమురయ్య కందగట్ల వెంకన్న మహిళా సీనియర్ నాయకురాలు,మడిపేద్ది సమ్మక్క, సైదమ్మా, ఇండ్ల సమ్మక్క రేణుక రామక్క రాణి అరుణ,పద్మ తదితరులు పాలొగొన్నారు.











# శ్రీ ఉమమహేశ్వర, దర్గా ఆలయంలో గువ్వల బాలరాజు-అమల దంపతులు



ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ నవంబర్ 10:

అచ్చంపేటలో చివరి రోజు నామినేషన్ దాఖలు ఉన్నందున శుక్రవారం ఉదయం అచ్చంపేట అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయనున్న శుభ సందర్భంగా అచ్చంపేట మండల%శీ% రంగాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న శ్రీ ఉమమహేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆశీర్వాదం తీసుకున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజు - అమల దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్, ఈవో సాధారణంగా ఆహ్వానించి అర్చకులతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అర్చకులు వీరయ్య శాస్త్రి, ఆలయ కమిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. తధానంతరం రంగాపురం గ్రామంలో వెలిసిన నిరంజన్ షావలి దర్గాలో దర్గా కుల పెద్దల సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.





# రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు

(మొదటిపేజీ తరువాయి..)

పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా తొర్రూర్ పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి హనుమాండ్ల ఝాన్సీ యశస్విని రెడ్డి మాట్లాడుతూ. పాలకుర్తి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న నన్ను పాలకుర్తి ప్రజానీకం ఆదరించి నన్ను ఆశీర్వదించి కాంగ్రెస్ గెలుపు కొరకు బహిరంగ సభను విజయవంతం చేసిన ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని వారన్నారు. పార్టీ నాయకులు కార్యకర్తలు ఇదే అభిమానాన్ని గుండెల్లో నింపుకొని ఈనెల 30న జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కి "కర్రు కాల్చి వాత పెట్టాలని" వారు పిలుపునిచ్చారు. ఎన్నికలు జరిగే సమయం కేవలం 20 రోజులే ఉన్నందున పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం సైనికుల కృషి చేయాలని ఈ సమయంలో పార్టీలో చిన్నచితక అవరోధాలు ఎదురైనా మనస్పర్ధలు లేకుండా నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ గెలుపే ఏకైక లక్ష్యంగా పనిచేస్తే నేను గెలిచిన వెంటనే ఐదు సంవత్సరాలు మీయొక్క సంక్షేమం కోసం సేవకురాలుగా పని చేస్తానని కార్యకర్తలకు వాగ్దానం చేశారు. బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి పై కొన్ని మీడియాలలో తప్పుడు ప్రచారాలు ఆరోపణలు చేయడం సరికాదని వారు హితవు పలికారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆదరణ చూడలేక ఎర్రబెల్లి దయాకర్ రావు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు కాంగ్రెస్ పార్టీపై బురద జల్లడం మానుకోవాలని. పాలకుర్తి నియోజకవర్గం లో ఎర్రబెల్లి ఎన్ని ఎత్తుగడలు వేసినా, ఎన్ని ఆటంకాలు సృష్టించిన కాంగ్రెస్ పార్టీ గెలుపు తధ్యమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మండల నాయకులు ముఖ్య కార్యకర్తలు పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి చిత్రలేఖన పోటీలకు హరిపిరాల విద్యార్థులు ఎంపిక

◆ ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయ బృందం

తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)-నవంబర్ 10:

మండలంలోని హరిపిరాల జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి చిత్రలేఖన పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం బి. వెంకటేశ్వరరావు, డ్రాయింగ్ టీచర్ నిమ్మల రవి లు తెలిపారు. శుక్రవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల హైదరాబాద్ లో కేంద్ర ఇంధన వనరులు శాఖ ఎన్ టిపిసి ఆధ్వర్యంలో వీ ఆర్ ఫ్రొ ప్లానెట్ పీపుల్,లైఫ్ -లైఫ్ స్టైల్ ఆఫ్ ఎన్విరాన్మెంట్' అనే అంశాలపై నిర్వహించిన పోటీలలో పాఠశాలకు చెందిన విద్యార్థులు గ్రూప్- ఏ నుండి ఓ.మౌశిక్ ఏడవ తరగతి,తోట మహేష్ ఏడవ తరగతి గ్రూప్ -బి నుండి తలారి మణికాంత్ పదవ తరగతి, కుమ్మరి రాజు పదవ తరగతి విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చి ఈ నెల 16న హైదరాబాద్ లో నిర్వహి%శీ%చే రాష్ట్రస్థాయి చిత్రలేఖపోటిలో పాల్గొంటారని తెలిపారు. సుమారు15 వేల పెయింటింగ్స్ లో పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థుల పెయింటింగ్స్ ఎంపిక కావడం హర్షనీయమన్నారు. ఈ సందర్భంగా డ్రాయింగ్ టీచర్ నిమ్మల రవి ని, ఎంపికైన విధ్యార్థులను ఉపాద్యాయ బృదం, గ్రామస్తులు అభినందంచారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం.రవి, సుధాకరా చారి, మధుకర్ రాజేశ్వర్, కుమార్, సంపత్ కుమార్, శంకర్, తస్లీమా సుల్తానా, మహేందర్, సంపత్, చంద్ర ప్రకాష్, విజయలక్ష్మి, శ్రీనివాసులు, సతీష్, తదితరులు పాల్గొన్నారు.





# ఉప్పెనలా కదిలిన గులాబీ సైన్యం

- అమ్రాబాద్ మండలం గులాబీమయం..
- బైకులతో భారీ ర్యాలీ నిర్వహించిన నాయకులు కార్యకర్తలు





**అమ్రాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్) -నవంబర్ 10:**

అమ్రాబాద్ మండలం శుక్రవారం గులాబీ మయంగా మారింది. అచ్చంపేట అసెంబ్లీ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా శుక్రవారం అచ్చంపేట పట్టణంలో నామినేషన్ దాఖలు చేస్తున్న సందర్భంగా అమ్రాబాద్ మండలం నుంచి ప్రతి గ్రామం నుంచి బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పార్టీ అభ్యర్థి గువ్వల బాలరాజ్ మద్దతుగా వందల సంఖ్యలో బైకులతో భారీ ర్యాలీ నిర్వహించారు. వందలాది బైకులతో జెండాలు ఏర్పాటు చేసుకొని గువ్వల బాలరాజు నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేసుకుంటూ, కారు గుర్తుకు ఓటు వేయాలంటూ నినాదాలు చేశారు. నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# నవంబర్ 11న ఛలో హైదరాబాద్

- మాదిగ, ఉపకులాల విశ్వరూప మహాసభకు తరలిరండి
- ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణకు తక్షణమే చట్టబద్రత కల్పించాలని కోరుతూ..
- మన్ననూర్ అంబేద్కర్ చౌరస్తాలో వాల్ పోస్టర్ విడుదల

**ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారగొండ వెంకటేష్ నవంబర్ 10:**

నేడు హైదరాబాదులో మాదిగ ఉపకులాల విశ్వరూప మహాసభ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధినేత మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు శుక్రవారం అచ్చంపేట నియోజకవర్గంలోని అమ్రాబాద్ మండలం మన్ననూరు గ్రామం లో అంబేద్కర్ చౌరస్తా కూడలి దగ్గర శ్రీశైలం - హైదరాబాద్ ప్రధాన జాతీయ రహదారిపై మాదిగల ముఖ్య నేతల ఆధ్వర్యంలో వాల్ పోస్టర్లను విడుదల చేయడం జరిగింది. శనివారం మాదిగల ఉపకులాల విశ్వరూప మహాసభ హైదరాబాద్ నడిబొడ్డు ప్యారేట్ గ్రౌండ్స్ లో జరిగే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రానున్నారని ఎం వి ఎఫ్ ఉమ్మడి మహబూబ్నగర్ ఉపాధ్యక్షుడు వెంకటయ్య, మాదిగల స్టూడెంట్ ఫెడరేషన్ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కన్వీనర్ కొయ్యల భరత్ కుమార్ మాదిగ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి మాదిగల ఉద్యమ నేత, వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ రాను న్నారని తెలిపారు. నేడు జరగబోయే కార్యక్ర మానికి జిల్లా నలుమూలల నుండి మాదిగ మేధావులు, విద్యావంతులు, మాదిగలు అధిక సంఖ్యలో తరలిరావాలని వారు పిలుపునిచ్చా రు. ఈ కార్యక్రమంలో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ గ్రామ అధ్యక్షుడు ముప్పల శ్రావణ్, జానయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు రెడ్డి పాక వెంకటయ్య, దేశపోగు పర్వతాలు, మేతరి హుస్సేన్, సుమన్, రవి, శేఖర్, గణేష్, సుధాకర్, సూర్యం, బైండ్ల సంఘం నాయకులు ఉప్పల శివకుమార్‌తోపాటు మరి కొందరుపాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణలో ప్రణాళికబద్ధంగా పనిచేస్తున్నాం



**మహబూబాబాద్, (నేటి ఫోకస్ న్యూస్)-నవంబర్ 10:**

రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా నిర్వహణలో అధికారులను అప్రమత్తం చేస్తూ విధులను ప్రణాళిక బద్ధంగా నిర్వహిస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక వివరించారు. శుక్రవారం ఐడిఓసిలోని కలెక్టర్ కార్యాలయ ఎన్నికల కంట్రోల్ రూమ్ను ఎలక్షన్ జనరల్ అబ్జర్వర్ ఇరా సింఘాల్, ఎన్నికల వ్యయ పరిశీలకులు బాబు రాయ, పోలీస్ ఎన్నికల అబ్జర్వర్ ఆకాష్ తోమర్ లతో జిల్లా ఎన్నికల అధికారి శశాంక సందర్శించి కంట్రోల్ రూమ్ పనితీరును వివరించి చెప్పారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎన్నికల నిర్వహణపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పనితీరును వివరించారు. నిరంతరం 24 గంటలు పర్యవేక్షణలో సిబ్బంది ఉన్నారని విధులు కేటాయించడం జరిగిందన్నారు ఎప్పటికప్పుడు సలహాలు సూచనలు ఇస్తూ అప్రమత్తం చేస్తున్నామన్నారు. జిల్లాలో రెండు నియోజకవర్గాలు తమ పరిధిలో ఉన్నాయని 101 డోర్నకల్ నియోజకవర్గ కాగా మరొకట 102 మహబూబాబాద్ నియోజకవర్గంగా తెలియజేశారు ఈ రెండు నియోజకవర్గాలు షెడ్యూల్ ట్రైబ్స్ రిజర్వుడు క్యాటగిరీలో ఉన్నాయన్నారు. అలాగే జిల్లాలో 4,72,602 ఓటర్లు నమోదయి ఉన్నారన్నారు డోర్నకల్ నియోజకవర్గంలో 219263 మొహబ్బత్ నియోజకవర్గంలో 253339 ఓటర్ లు ఉన్నట్లు తెలియజేశారు. జిల్లాలో 80 సంవత్సరాలు దాటిన వయోవృద్ధులు దివ్యాంగులు 12 691 మందిని గుర్తించడం జరిగిందన్నారు.

పోలింగ్ కేంద్రాలకు రాలేని ఓటర్లు గుర్తించి 12 డి ఫారం అందించడం జరిగిందని, పోలింగ్ కేంద్రాల వద్ద కూడా దివ్యాంగులకు వీల్ చైర్ ఏర్పాటు ర్యాంపులు వంటివి ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామన్నారు పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. సివిజిల్ యాప్ ద్వారా 40 ఫిర్యాదుల స్వీకరించి 26 ఫిర్యాదుల పై చర్యలు తీసుకుంటున్నామన్నారు అలాగే సువిధ యాప్ లో నాలుగు అనుమతులకు గాను రెండు అనుమతించడం జరిగిందన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ పాటిల్ వివరిస్తూ జిల్లాలో డోర్నకల్ నియోజకవర్గం లో ఉన్న 161 పోలింగ్ స్టేషన్లకు గాను 30 లోకేషన్లో ఉన్న 27 పోలింగ్ స్టేషన్లపై దృష్టి పెట్టామన్నారు అదేవిధంగా మహబూబాబాద్ లో 177 పోలింగ్ కేంద్రాలకు గాను 31 లొకేషన్ లలో ఉన్న 34 పోలింగ్ స్టేషన్ లపై నిగా పెట్టామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

